HHR16-1-1-HI

# క్రైస్తవులందరి ఆరోహణమును గురించిన బైబిలు వివరణ - కార్యక్రమము 1

అనౌన్సర్: నేటి ద జాన్ ఆంకర్ బర్గ్ షోలో, భవిష్యత్తులో ప్రపంచమంతటిని కుదిపివేయగల మూడు ప్రధాన అంశములను గురించి బైబిలు ఏమి చెబుతున్నదో చూడనున్నాము. మొదటిది, ఎక్కడికి వెళ్లారో తెలియకుండా కోట్లాదిమంది ప్రజలు అకస్మాత్తుగా మాయమైపో నున్నారు; రెండవది, ప్రపంచ నాయకత్వ అధికారము అమెరికా దేశము నుండి తొలగిపోతుంది; మూడవది, ప్రపంచ నాయకుడు తాను అన్ని దేశముల మధ్య శాంతిని మరియు సమరస్యమును తీసుకు వచ్చెదనని ప్రకటించుకుంటాడు. ఇదెందుకు జరుగుతుంది? ఆర్భాటముతోను, ప్రధానదూతశబ్దముతోను, దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును; క్రీస్తునందుండి మృతులైన వారు మొదట లేతురు.ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితోకూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘములమీద కొనిపోబడుదుము అని బైబిలు చెబుతున్నది. ఈ అద్భుతమైన విషయము జరుగగానే అవిశ్వాసులు మాత్రమే భూమిపైన మిగిలిపోదురు.

మరియు క్రైస్తవులందరి ఆరోహణమును గురించిన బైబిలు వివరణలను మీకు తెలియ చేయడానికి మన దేశములోనే ప్రఖ్యాత ప్రవచన పండితులుగా పేరుపొందిన ముగ్గురిని నేటి కార్యక్రమమునకు ఆహ్వానించాను. వారెవరనగా: డా. ఎడ్ హిండ్సన్, రావలింగ్ స్కూల్ ఆఫ్ డివినిటీలో డీన్ గాను మరియు లిబర్టీ యూనివర్సిటీలో మతపర విద్యపై ముఖ్య ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు. ఆయన "ద కింగ్ ఈజ్ కమింగ్" అనే కార్యక్రమములో వ్యాఖ్యాతగా ఉన్నారు, మరియు ప్రవచనములపై 40 పుస్తకములను వ్రాసారు మరియు ఐదు బైబిలు వ్యాకరణములకు ఎడిటరుగా పనిచేశారు. రెండవవారు, డా. మార్క్ హిచ్ కాక్, డల్లాస్ థియోలాజికలు సెమినరీలో బైబిలు వివరణకు అసోసియేటు ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు. ఆయన బైబిలు ప్రవచనములపై 30

పుస్తకములను వ్రాసాడు మరియు ఫైత్ బైబిలు చర్చులో సీనియర్ పాస్టరుగా ఉన్నారు. ఇక మూడవ వారు, డా. రోనీ రోడెస్, రీజనింగ్ ఫ్రమ్ ద స్క్రిప్చర్స్ పరిచర్యల అధ్యక్షులు. డల్లాస్ థియోలాజికల్ సెమినరీలో బోధకులుగా ఉన్నారు మరియు ప్రవచనములపై 70 పుస్తకములను వ్రాసారు. ద జాస్ ఆంకర్ బర్గ్ షో లోని ఈ ప్రత్యేక శీర్షికకు మిమ్మును ఆహ్వానిస్తున్నాము.

*****

**మా డా. జాస్ ఆంకర్ బర్గ్:** : కార్యక్రమానికి స్వాగతం. నేను జాస్ ఆంకర్ బర్గ్, నేటి మా కార్యక్రమమును చూస్తున్నందుకు వందనములు. గత 30 రోజులలో మీలోని 8. మిలియనుల ప్రజలు మా సోసియల్ మీడియా సైట్ ద్వారా మమ్మును కలుసుకున్నారని మీకు తెలుసా, అలాంటి వారిలో మొప్పావు వంతు ప్రజలు నేడు మేము వివరించనైయున్న విషయములను గురించిన ప్రశ్నలే అడిగారు. అది యేసు క్రీస్తు యొక్క రెండవ రాకడ మరియు దాని తరువాత భూమిపై జరగనున్న సంగతులు. కనుక బైబిలులో స్పష్టముగా చెప్పబడుతున్న విషయములను మీకు వివరించుటకు నేను మన దేశములోనే బైబిలు ప్రవచనములపై ముఖ్య పండితులుగా పేరుపొందిన వారిలో ముగ్గురిని ఇక్కడికి ఆహ్వానించాను. నేటి మన అతిధులు డా. ఎడ్ హిండ్సన్, డా. మార్క్ హిట్చ్ కాక్, డా. రోన్ రోడెస్. వీరు ముగ్గురునూ బైబిలు ప్రవచనములకు సంబందించిన విషయములపై 140 పుస్తకములను వ్రాసినారు.

మరియు ప్రియులారా, యేసు రెండవ రాకడను గురించిన ఒక ప్రధాన వాక్యభాగముతో నేటి కార్యక్రమమును ప్రారంభించ తలంచుచున్నాను, ఇంటిదగ్గర కూర్చున్న మీరు కూడా వాటిని గురించి మేము చర్చించుటకు ముందే బైబిలులో వాటిని గురించి ఏమి వ్రాయబడి యున్నాదో గ్రహించుకోవాలనే ఉద్దేశముతో ఇలా చేస్తున్నాము, సరేనా? 1 థెస్సలొనీకయులకు 4:13-18 వచనములలో అపోస్తలుడైన పౌలు

థెస్సలొనీకయులకులోని సంఘమునకు వ్రాస్తూ, "సహోదరులారా, నిరీక్షణలేని యితరులవలె మీరు దుఃఖపడకుండు నిమిత్తము, నిద్రించుచున్నవారిని గూర్చి మీకు తెలియకుండుట మాకిష్టములేదు.యేసు మృతి పొంది తిరిగి లేచెనని మనము నమ్మినయెడల, అదే ప్రకారము యేసునందు నిద్రించినవారిని దేవుడాయనతో కూడ వెంటబెట్టుకొని వచ్చును. మేము ప్రభువుమాటను బట్టి మీతో చెప్పునదేమనగా, ప్రభువు రాకడవరకు సజీవులమై నిలిచియుండు మనము నిద్రించినవారికంటె ముందుగా ఆయన సన్నిధి చేరము." అంటున్నాడు.

తరువాత అతడు: "ఆర్భాటముతోను, ప్రధానదూతశబ్దముతోను, దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును; క్రీస్తునందుండి మృతులైన వారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితోకూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘములమీద కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందుము. కాబట్టి మీరు ఈ మాటలచేత ఒకనినొకడు ఆదరించుకొనుడి."

డా. ఎడ్ హిండ్సన్, గారు థెస్సలొనీకలోని అద్భుతమైన సంఘమునకు ఈ వాక్యభాగమును వ్రాయుటకుగల కారణమేమిటి. వారికి తెలిసినదేమిటి, మరియు వారి ప్రశ్నలు ఏమిటి? మరియు పౌలు వారికి ఏమి తెలియచేస్తున్నాడు?

డా. ఎడ్ హిండ్సన్: పౌలు తన రెండవ పరిచర్య ప్రయాణములో ఇక్కడకు వచ్చాడు; అతడు థెస్సలొనీకలో కేవలము మూడు వారములే ఉన్నాడు, సువార్తను ప్రకటించాడు, సంఘమును స్థాపించాడు బైబిలు

సిద్ధాంతములను అనగా క్రీస్తు రెండవ రాకడను గురించిన సిద్ధాంతమును కూడా వారికి నేర్పించాడు. దానిలోని ఒక భాగమే యేసు వారిని తీసుకు వెళ్ళుటకు తిరిగి వచ్చుట. వారికి ఉన్న ప్రశ్నలేమిటంటే, రాకడకు ముందే చనిపోయిన విశ్వాసుల సంగతేమిటి? వారు రెండవ రాకడను కోల్పోతారా? వారి ఆత్మలు నిత్యము వరకు శరీరములు లేకుండానే ఉండిపోతాయా? వారు రెండవ తరగతి పౌరులుగా ఉండిపోతారా? భావిష్యత్తులో రానైయున్న పరిశుద్ధుల గొప్ప సంహవాసమును వారు కోల్పోతారా? మధ్య కాలములో చనిపోయిన వారి సంగతేమిటి; మనతో పోల్చితే వారికి ఏమి జరుగుతుంది?

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అవును, మార్క్, "నిద్రించుచున్నవారిని గూర్చి మీకు తెలియకుండుట మాకిష్టములేదు". అని పౌలు చెప్పుటలో అతని ఉద్దేశము ఏమిటి. దాని అర్థమేమిటి?

**డా. మార్క్ హిచ్ కాక్:** మంచిది, అనేకులు ఇది ప్రాణమును గురించి తెలియ చేస్తుందనే అపోహలొనికి వచ్చి యున్నారు: అనగా ప్రాణము నిద్రలోనికి వెళ్ళిపోతుంది; అనగా నీ ప్రాణము నీవు మరణించిన సమయము నుండి ప్రభువు వచ్చే వరకు అచేతన స్థితిలోనికి వెళ్ళిపోతుంది అంటారు. కాని లేఖనములో నేను చదివిన కొన్ని వచన భాగములను బట్టి ఆ మధ్య కాలములో ప్రాణము అచేతన స్థితిలోకి వెళ్ళదని తెలుస్తుంది. 2 కొరింథీ 5:8 లో పౌలు యీ దేహమును విడిచి పెట్టి ప్రభువునొద్ద నివసించుటకు ఇష్టపడుచున్నాను అని చెబుతున్నాడు. కనుక, యేసు క్రీస్తు నందు విశ్వాసి మరణించిన వెంటనే ఆ వ్యక్తి యొక్క ప్రాణము లేక ఆత్మ పూర్తిగా చేతన స్థితిలో ఉండి ప్రభువుతో సహవాసమునకు చేరుకుంటుంది. ఇక్కడ నిద్ర శరీరము గురించి చెప్పబడుతున్నది. సమాధిలో ఉంచబడిన శరీరము నిద్రించుచూ ప్రభువు రాక కొరకు సంఘారోహణము కొరకు ఎదురుచూస్తుంటుంది.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : అవును, శరీరముకు భవిష్యత్తు ఉన్నదని చెబుతున్నారు.

డా. మార్క్ హిచ్ కాక్: అది నిజమే.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : మంచిది, ఇపుడు అది జరిగినప్పుడు దేవుడు క్రీస్తునందు నిద్రించిన వారిని తనతో తీసుకు వచ్చును అని ఉన్నది మరి దాని సంగతేమిటి?

డా. ఎడ్ హిండ్సన్: మంచిది, మరణమందు, ఆత్మ తనను అనుగ్రహించిన దేవుని యొద్దకు చేరుతుంది, శరీరము సమాధిలో ఉంచబడుతుంది. అయితే ఇక్కడ పౌలు సంఘా రోహణమును గురించి ఇస్తున్న వాగ్దాన మేమంటే సంఘారోహణ సమయమందు ప్రభువైన యేసుతో పరలోకము నుండి ఆత్మ దిగివస్తుంది మరియు శరీరము పునరుత్తనము పొందుతుంది. కనుక ఇక్కడ ఒక దేవుని బూర ధ్వని, ప్రధాన దూత శబ్దము వంటి విజయ స్వరము వినిపిస్తుంది. అప్పుడు క్రీస్తు నందుండి మృతులైన వారి శరీరములు పైనుండి వచ్చిన ఆత్మతో తిరిగి ఐక్యమవుతాయి. ఇప్పుడు, కొందరు, "నిత్యత్వములో మనకు శరీరము యొక్క అవసరత" ఏమిటి అంటారు. అయితే యేసు పునరుత్తనమును గురించి పౌలు ఇక్కడ చెబుతున్న వాగ్దానమును చూస్తే: ఆయన భౌతికమైన, మనము కలిగియున్న శరీరముగా చెబుతున్నాడు కనుక అదే రీతిగా మనము కూడా భౌతికమైన నేడు మనకు కనిపిస్తున్న శరీరముతో పునరుత్తానము పొందుతాము.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : మంచిది. మరియు మార్క్, తరువాత ఆయన ముఖ్యమైన మాటలను చెబుతున్నాడు. అతనికి ఈ సమాచారము ఎక్కడిది? "మేము ప్రభువుమాటను బట్టి మీతో చెప్పునదేమనగా" అంటున్నాడు. ఇప్పుడు, దీని అర్ధము ఏమిటి?

**డా. మార్క్ హిచ్ కాక్:** మంచిది, పౌలు ఈ సమాచారం ప్రభువు దగ్గర నుండే లభించింది. 1 కొరింథీ 15 లో, సంఘరోహణమును గురించిన విషయాలు రహస్యము అని చెప్పబడినవి. కనుక ఆయన ప్రభువు దగ్గర పొందుకున్న ప్రత్యేక ప్రేరేపణతో ఇది వ్రాస్తున్నాడు. అయితే యేసు భూమిపై యుండగానే దీనిని బోధించాడు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : యోహాను 14.

**డా. మార్క్ హిచ్ కాక్:** యోహాను 14:1-3. "దీనిని మేము ప్రభువు మాటల ఆధారముగా చెబుతున్నానని" అతడంటున్నప్పుడు పౌలు ఈ సమాచారమును యేసు బోధనలలో నుండి పొందుకున్నాడు, ఆలాగుననే కొంత సమాచారమును ప్రభువు దగ్గర నుండి స్వయముగా ప్రేరణతో పండుకుని యుండవచ్చు. కనుక ఇది పౌలు కల్పించినది కాదు. అయితే దీనినాయన ప్రభువు దగ్గరనుండి స్వయముగా పొందుకున్నాడు ఇది మనకవసరమైన ప్రశస్తమైన సత్యము.

**డా. రోనీ రోడెస్:** జాన్, ఇది చాలా ప్రత్యేకమైనది అంటున్నాను ఎందుకంటే నేడు నేటికి కూడా కొందరు క్రైస్తవులు ఇది పౌలు కల్పించి చెప్పిన సిద్ధాంతము అంటున్నారు. కాని అది అతడు స్వయముగా ప్రభువు నుండి పొందుకున్నట్లుగా ఈ వచనము చెబుతున్నది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మంచిది, ఇప్పుడతడు ఏమి చెబుతున్నాడు? నా ఉద్దేశము, "ప్రభువే స్వయముగా" అనేది పెద్ద విషయము దానిని అలానే గమనించండి.

**డా. ఎడ్ హిండ్సన్:** మంచిది, "పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును", కనుక క్రీస్తు దిగివచ్చుట ఉన్నది. అయిననూ ఆయన మేఘములపైన దిగి వచ్చి విశ్వాసులను పరలోకమునకు, మేఘములలోనికి తండ్రి

ఇంటికి, చివరికి తననక్కడ కలుసుకోను నట్లుగా వచ్చునని వివరిస్తున్నాడు. కనుక ఇక్కడ క్రీస్తు రాకడ యొక్క వాగ్దానము ఉన్నది; మృతి చెందిన విశ్వాసుల పునరుత్తనమును గురించిన వాగ్ధానము ఉన్నది. ఈ సన్నివేశములన్ని- పునరుత్తనము, క్రీస్తు రాకడ సంఘారోహణమునకు చెందిన సన్నివేశములన్ని ఈ ఒక్క వాగ్ధానములోనే ఈ ఒక్క వాక్య భాగములోనే నిక్షిప్తమై యున్నవి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మరియు మార్క్, ఆయనొక ఆజ్ఞ ఇస్తున్నాడు. ఆయన ప్రధాన దూత శబ్దముతో మేఘములపై రాగానే క్రీస్తునందు నిద్రించిన వారు మొదట లేతురు అని చెబుతున్నాడు.

**డా. మార్క్ హిచ్ కాక్:** అవును.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : సరే? ఆలాగున వారు కొనిపోబడుదురు, కాని తరువాత "మనము" - ఇది నాకెంతో ఇష్టము; తిరిగి పౌలు తన జీవిత కాలములోనే జరుగుతుందని ఆశించి తనను తాను కలుపుకుంటూ - మన మందారం మధ్యాకాశములో ప్రభువును కలుసుకుందుము అంటున్నాడు.

**డా. మార్క్ హిచ్ కాక్:** అది నిజమే. ఇది చాలా చిన్న విషయము ప్రభువు ఎప్పుడు తిరిగి వచ్చినా విశ్వాసులు రెండే రీతులుగా ఉంటారు- అయితే వారు మరణించి యుంటారు లేక సజీవులుగా ఉంటారు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అవును.

**డా. మార్క్ హిచ్ కాక్:** వారు మరణించి యుంటే, అప్పుడు వారి శరీరములు పునరుత్తనము పొంది వారి పరిపూర్ణము చేయబడిన ఆత్మలతో తిరిగి కలుసుకుంటాయి. ఆ శరీరము అక్షయమైన వాడబార నటువంటి శరీరము. అయితే క్రీస్తు రాకడ వరకు సజీవులుగా భూమిపై నిలిచి యుండు వారు ప్రభువుతో ఉండుటకు

వెనువెంటనే కొనిపోబడుదురు. 1 థెస్సలొనీకయులకు 4:17 "కొనిపోబడుదుము" అనే మాట సంఘారోహణమును గురించి తెలియచేయుటకై వాడబడినది. అనేకులు సంఘారోహణము అనే పదము బైబిలులో వ్రాయబడలేదు అని చెబుతుంటారు. కాని అక్కడ వాడబడిన గ్రీకు పదమును గమనిస్తే, వ్రాయబడిన గ్రీకు పదము హర్పాజో, అనగా కొనిపోబడుట లేక ఎత్తుకొనిపోబడుట లేక లాక్కొని వెళ్ళుట అనే అర్థాలు కలవు. కనుక సజీవులుగా నిలిచి యుండువారు అకస్మాత్తుగా మార్పు పొందెదరు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అవును.

**డా. మార్క్ హిచ్ కాక్:** తిరిగి, వారందరూ అక్షయమైన వాడబారని, నిత్య శరీరమును రెప్ప పాటులోనే పొందుకుంటారు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అవును. దీనిని కొంచము వివరించుకుందాము, ఎందుకంటే "బైబిలులో రెప్చర్ అనే సిద్ధాంతము ఎక్కడ ఉన్నదనే వారినేకులు ఉన్నారు". ఇది ఉన్నది కానీ అది గ్రీకు పదము హర్పిజో లో ఉన్నది. కాని వారు బైబిలును లాటిను భాషలోనికి తర్జుమా చేసినప్పుడు ఏమి జరిగింది, రోస్?

**డా. రోనీ రోడెస్:** మంచిది, వారు వాడిన మరొక మాట రాప్టస్, ఇది రపేరే అనే మరొక మాటనుండి వచ్చింది. అక్కడ నుండి రెప్చర్ అనే పదము వచ్చింది. దీనర్థము అయితే ఎత్తుకుని వెళ్ళుట లేక బంధించుట అనే అర్థము వస్తుంది. బలవంతముగా ఎత్తుకుని వెళ్ళుట అనేది దీని అసలైన అర్థము. అంటే ఇదేదో సున్నితమైన లేక మృదువుగా ప్రభువుతో మేఘములపై కొనిపోబడుట కాదు, కాని ప్రభువుతో తన ప్రజలు మేఘములపై కలుసుకొనునట్లుగా బలవంతముగా కొనిపోబడుట.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : అవును. ఇప్పుడు, "క్రీస్తునందుండి మృతులైన వారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితోకూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘములమీద కొనిపోబడుదుము." బోస్టన్లో కాదు మేఘముల మీద కొనిపోబడుట అంటే ఏమిటో చెప్పండి.

డా. ఎడ్ హిండ్సన్: మంచిది, ఈ లేఖన భాగములో ఉన్న విషయమంతటిలోను ఇది ముఖ్యమైనది అనుకుంటున్నాను. దీనిలో ప్రభువు ఆకాశ మేఘములపైన క్రీస్తు పెండ్లి కుమార్తెను తండ్రితో పరలోక గృహములో ఉండుటకు కొనిపోవుటకు వచ్చు సందర్భము. ఈ సమయము ఆయన భూమిపైకి రాడు; భూమిని ఎంత మాత్రము తాకడు. విశ్వాసులు మేఘములపై కొనిపోబడుదురు. కనుక కొనిపోబడుట అనే ఆలోచన కేవలము ఈ వాఖ్యభాగమునకే పరిమితమైనది కాదు. హనోకు కొనిపోబడినాడు, ఏలీయా కొనిపోబడినాడు, బైబిలు గ్రంథ మంతటిలో కొనిపోబడుటనేవి ఉన్నవి. ప్రకటన గ్రంధములో ఇద్దరు సాక్షులు కొనిపోబడినట్లుగా ఉన్నది. ఇది ఇక్కడ మాత్రమే కాదు కానీ లేఖనమంతటిలోను ప్రతి వ్యక్తి యొక్క చిట్ట చివరి గమ్యము కొరకై ప్రభువు యొక్క ప్రణాళిక మరియు ఉద్దేశము తెలియ చేబడునట్లు వివరించబడినది. ఆయన నీ ఆత్మ కొరకు మాత్రమే కాదు నీ శరీరము కొరకు కూడా వస్తున్నాడు.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : కనుక రెండు విషయాలు ఉన్నవి ఎడ్. ఒకటి, బైబిలును చదువుతున్న ప్రతి క్రైస్తవుడు సంఘారోహణము తప్పక జరుగుతున్నదని ఒప్పుకోవాలి,సరేనా? ఇది బైబిలులో ఉన్నది, అవునా? రెండవది, క్రీస్తు రెండవ రాకడను గురించిన ప్రవచనములను మనము చదువుతున్నప్పుడు దీనిలో రెండు సందర్భములు ఉన్నట్లుగా అనిపిస్తుంటుంది. అవేమిటి?

**డా. ఎడ్ హిండ్సన్:** మంచిది, మేఘములపైకి కొనిపోబడుట రెండవది భూమిపైకి వచ్చుట: మనము పరలోకముకు కొనిపోబడినప్పుడు ఏవేవి జరగాలి; మనము క్రీస్తుతో భూమిపైకి వచ్చినప్పుడు ఏమి జరుగును?

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అవును, ఇక్కడి సమాచారమును మనము గ్రహిస్తే, ఉదాహరణకు ఈ రెండు సందర్భములకు మధ్య కొన్ని సంవత్సరముల తీర్పు సమయము ఉన్నదని అనుటకు గల కారణము ఏమిటంటే:

సంఘారోహణ మంటే క్రీస్తు మధ్యాకాశమునకు వచ్చుట మనము ఆయనను మేఘములపై కలుసుకొనుట; అయితే రెండవ రాకడలో క్రీస్తు భూమిపైకి వచ్చును.

సంఘారోహణములో క్రీస్తు తన పరిశుద్ధుల కొరకు వచ్చును; మరియు రెండవ రాకడలో క్రీస్తు తన పరిశుద్ధులతో వచ్చును.

సంఘారోహణ సమయములో విశ్వాసులు భూమిపై నుండి కొనిపోబడుదురు; రెండవ రాకడలో అవిశ్వాసులు భూమిపై నుండి కొనిపోబడుదురు.

సంఘారోహణములో క్రీస్తు తన పెండ్లి కుమార్తెను తీసుకు వెళ్ళును; రెండవ రాకడలో క్రీస్తు తన పండ్లి కుమార్తెతో వచ్చును.

సంఘారోహణ మప్పుడు సూచన లేవీ ఉండేవి అవి రెప్పపాటులో జరుగు క్రియ అని మనము మిగిలిన వచనములలో చదువుతాము, రెండవ రాకడలో, మనము మత్తయి 24 అధ్యాయములో చదువుతున్న సూచనలన్నీ జరుగును.

సంఘారోహణము అకస్మాత్తుగా జరుగుతుంది, రెప్ప పాటులో జరిగిపోతుంది, క్రీస్తునందు విశ్వాసులు మాత్రమే దానిని చూస్తారు; రెండవ రాకడలో ఆయన ప్రపంచ మంతటికినీ కనబడును ప్రతి నేత్రము ఆయనను చూచును.

సంఘారోహణము తరువాత శ్రమకాలము ప్రారంభమౌతుంది; మరియు రెండవ రాకడ తరువాత వెయ్యేండ్ల పాలన ప్రారంభమౌతుంది.

ఇపుడు, ఇవి కొన్ని విషయములు మాత్రమే తరువాతి కార్యక్రమములలో మిగిలినవి వివరించనున్నాము. ఈ భేదములు రెండు సందర్భములలో క్రీస్తు రాకడ జరుగుతుందని తెలియచేస్తున్నవి.

డా. ఎడ్ హిండ్సన్: అవును, ఇవన్నీ ఒకే సమయములో జరుగుటకు అనేక విషయములు జరుగ వలసి ఉన్నవి.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : అది కచ్చితముగా నిజమే.

డా. ఎడ్ హిండ్సన్: ఇది రెండు సందర్భములలో జరుగుటనేది తథ్యము.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : మంచిది. వీటిని ప్రక్కన బెడితే, సంఘారోహణము ఎప్పుడు జరుగుతుంది అది ఏమిటి అనే విషయములో క్రైస్తవులకు భిన్న అభిప్రాయములు కలవు. కనుక మేమొక విరామము తీసుకోనున్నాము, మరియు మేము తిరిగి వచ్చిన తరువాత దీని కొరకు ప్రజలకున్న భిన్న అభిప్రాయములను చర్చించనున్నాము. ప్రాయులారా, మీరిది పోగొట్టుకోరనుకుంటాను. చూస్తూనే ఉండండి.

*****

డా. జాన్ ఆంకర్ బర్గ్:     : మంచిది, మేము తిరిగి వచ్చాము, మనము సంఘారోహణము మరియు రెండవ రాకడ గురించి డా. ఎడ్ హిండ్సన్, డా. మార్క్ హిచ్ కాక్, డా రోన్ రోడెస్ తో మాట్లాడుతున్నాము. సంఘరోహణము గురించి సంఘములో నాలుగు ఆలోచనా విధానములున్నవి వాటిని మేము వివరించనున్నాము. మొదటిగా, సంఘరోహణము శ్రమకాలముకు ముందు జరుగుతుందా. దేనిని శ్రమలకు ముందు ఆలోచనా విధాన మంటారు. ఇదేమిటి?

డా. ఎడ్ హిండ్సన్: దీనర్థ మేమంటే యేసు శ్రమ కాలమునకు మరియు తీర్పు దినములకు ముందు మరియు ప్రకటన గ్రంధములో చెప్పబడిన తీర్పుల భూమిపైకి వచ్చుటకు మునుపే సంఘము తండ్రి ఇంటికి కొనిపోబడుతుంది. శ్రమకాలమునకు ముందు అనే ఆలోచన సంఘారోహణము రెప్పపాటులో జరుగుతుందని విశ్వసిస్తుంది: ఇది ఎప్పుడైనా ఏ సమయములోనైనా జరుగుతుంది. నేను వచ్చుటను గమనించండి, నను వచ్చుటకు కనిపెట్టుకుని ఉండండి, ఆకాశమువైపు చూస్తూనే ఉండండి, యేసు ఏ నిమిషములోనైనా తిరిగి రావచ్చును.

డా. జాన్ ఆంకర్ బర్గ్:     : అవును. రోన్, "బైబిలులో సంఘారోహణమనేది ఉన్నది కాని అది మరొక సందర్భములో జరుగుతుంది, శ్రమకాలము మధ్యలో సంఘారోహణము జరుగుతుందనే" ఆలోచన కలవారు కూడా కొందరు ఉన్నారు. దీనిని మధ్య శ్రమకాల సంఘారోహణము అంటారు. శ్రమ కాలమంతటిని మనము అనుభవించాము కాని శ్రమకాల చరమాంకములోని వాటినుండి తప్పించబడతాము అంటారు. దీనిని మరికొంత వివరించండి. మధ్య శ్రమకాల  సంఘారోహణమంటే ఏమిటి?

డా. రోనీ రోడెస్:   మంచిది, దానియేలు గ్రంథము 9: 27 ప్రకారము శ్రమకాల వ్యవధి ఏడు సంవత్సరములు. మధ్య శ్రమకాల ఆలోచన విధానము ప్రకారము ఆలోచిస్తే సంఘ ఆరోహణము శ్రమకాలములోని మూడున్నర సంవత్సరముల తరువాత జరుగుతుంది. దేవుని ఉగ్రత శ్రమకాల రెండవ భాగములో కుమ్మరించబడుతుంది అంటే మహా ఉగ్రత సమయమునకు మునుపే సంఘ ఆరోహణము జరుగుతుంది అంటారు. ఇక్కడ ఎదురవుతున్న సమస్య ఏమిటంటే శ్రమకాలమంతటా దేవుని ఉగ్రత కుమ్మరించబడుతుందని లేఖనము తెలియచేస్తున్నది. ఉదాహరణకు ప్రకటన 3:10 అన్ని ఆలోచిస్తే సంఘము శ్రమల కాలంగా పిలువబడుతున్న "ఉగ్రత దినమునుండి" తప్పించబడుతుందని చెబుతున్నట్లుగా నాకు అనిపిస్తున్నది.

డా. జాస్ ఆంకర్ బర్గ్:    : శ్రమకాల మంతటి నుండి

డా. రోనీ రోడెస్:   శ్రమకాలమంతయూ. ఇప్పుడు, 1 కొరింథీ 15 లోని బూరలను ప్రకట గ్రంథము 11:15 లోని బూరలతో పోల్చి చూపిస్తూ అనేకులు వాదిస్తున్నారు. దానిలో చివరి బూర శబ్దముగా ఏడవ బూర ఊదబడుతుంది. అయితే ప్రకట గ్రంథములోని ఈ ఏడవ బూర శ్రమకాలము మధ్యలో ఊదబడుచుండుట వలన అప్పుడే సంఘ ఆరోహణము జరుగుతుందని అందువలన 1 కొరింథీ 15 లోని విషయాలు మధ్య శ్రమల కాలములో జరుగునని చెబుతున్నారు.

అయితే ఇక్కడ ఎదురౌతున్న సమస్య ఇవి రెండునూ పూర్తిగా భిన్నమైన సందర్భములకు సంబంధించిన అంశములు. ప్రకటన గ్రంధమును మీరు గమనిస్తే ఏడవ బూర ఊదబడినప్పుడు ఏడు పాత్రల తెగుళ్లు ప్రారంభించబడుచున్నవి. అది దేవుని ఉగ్రతను విడుదల చేస్తున్నది, కాని 1 కొరింథీ 15 అద్యాయములో బూర సంఘ ఆరోహణమును పరిశుద్ధులు మధ్య ఆకాశములో ప్రభువును కలుసుకొనుటను తెలియచేస్తున్నది.

మరియు నేను వ్రాసిన బూరలను గురించిన శీర్షికను మీరు చదివితే బైబిలులో బూరలు వివిధ సమయములలో వాడబడినట్లుగా మీకర్థమౌతుంది. కనుక మధ్య శ్రమకాల ఆరోహణమును గురించి వాదించుటకు ఇవి సరిపోనటువంటి ఆధారములు.

మరియు జాస్, భవిష్యత్తులో దేవుడు వాగ్దానములను ఎలా నెరవేర్చనున్నాడో తెలుసుకోవాలంటే దేవుడు భూతకాలములో వాగ్ధానములను ఎలా నెరవేర్చాడో ముందు గమనించండి. ఆయన చాలా కచ్చితముగా నెరవేర్చాడు. బూరలను గురించిన విషయాలను, దేవుని ఉగ్రతను మరియు సంఘము విడిపించబడే శోధన సమయమును కచ్చితమైన విధానములో ఆలోచిస్తే మధ్య శ్రమకాల ఆరోహణము అనేది సరిపోదు. సంఘ ఆరోహణమును కచ్చితముగా వివరించడానికి ప్రయతించినప్పుడు శ్రమకాలమునకు ముందు జరుగునసే విషయమే సరిగా సరిపోతుంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : డా. మార్క్ హిచ్ కాక్ గారు దీనికి అతి సన్నిహితమైన, కాని పూర్తిగా నిజము కానటువంటి మరొక విధానము కలదు. దానిని ఉగ్రతకు ముందు విధానము అంటారు. దానికి మరియు మధ్య శ్రమకాల ఆరోహణమనే వాటి మధ్య వ్యత్యాసమేమిటి?

**డా. మార్క్ హిచ్ కాక్:** మంచిది ఉన్న వివిధ ఆలోచనా విధానములలో ఉగ్రతకు మునుపు అనే ఆలోచనా విధానము చాలా నూతనమైన విధానము. ఇది సంఘ ఆరోహణము మూడు భాగములలో జరుగుతుందని చెబుతున్నారు. వారు ప్రకటన 6 అధ్యాయములోని ఆరు మరియు ఏడవ ముద్రల తీర్పుల మధ్య సమయములో సంఘ ఆరోహణము జరుగుతుందని చెబుతారు. కనుకనే, శ్రమకాలములోని మొదటి ఐదున్నర సంవత్సరములలో దేవుని ఉగ్రత కాక, మానవుని ఉగ్రత మరియు అపవాది ఉగ్రత మాత్రమే

ఉంటుందని చెబుతారు ఈ విధానము దేవుని ఉగ్రతను కేవలము చివరి రెండున్నర సంవత్సరముల శ్రమ కాలమునకు పరిమితము చేస్తుంది. కనుక ఆ సమయ ప్రారంభమునకు ముందు సంఘ ఆరోహణము జరుగుతుంది. లేఖనముల ఆధారముగా గమనిస్తే దీనిలో రెండు సమస్యలు ఎదురౌతున్నవి అవేమంటే ఒకటి దేవుని ఉగ్రత శ్రమకాల ఆరంభము నుండి కుమ్మరించబడుతుంది. అక్కడ ముద్రల తీర్పులను చూస్తాము...

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అవును, యేసు ముద్రలను తెరుస్తాడు.

**డా. మార్క్ హిచ్ కాక్:** అవును. యేసే గొర్రెపిల్ల. ఆయనే ముద్రలను విప్పుతున్నాడు. మరియు మొదట నాలుగు ముద్రలను గమనిస్తే; అంత్యకాలములో గుఱ్ఱములపై వచ్చే నాలుగురిని గురించి తెలియ చేయబడుతున్నది. మరియు యుద్ధములు కరువులు ఇలా వివిధ రకముల తెగుళ్లు సంబవిస్తున్ననూ ప్రభువు మాత్రము ఆ ముద్రాలన్నిటినీ విప్పినట్లుగా చెప్పబడుచున్నది. కనుక ఉగ్రత కేవలము శ్రమకాలము చివరనే అని చెప్పే ఆలోచన ప్రకటన 6 లో చెప్పబడిన వాటికి వ్యతిరేకముగా ఉన్నట్లుగా అనిపిస్తున్నది.

మరొక సమస్యేమిటంటే 1 థెస్సలొనీకయులకు 5 లో శ్రమల కాలమునకు పర్యాయ పాదముగా దేవుని ఉగ్రత దినమని చెప్పబడుచున్నప్పుడు ప్రజలు "శాంతి మరియు సంరక్షణ" అని చెప్పుటను గమనిస్తాము. మంచిది, ఆరు మరియు ఏడు ముద్రల తీర్పుల మధ్యలో ప్రజలు "శాంతి మరియు సంరక్షణ" అని చెబుతున్నట్లుగా ఉంచుట కొంత భిన్న వాతావరణముగా అనిపిస్తుంది. అప్పటికే ఐదు ముద్రల తీర్పులు జరిగిపోయినవి. నాలుగవ ముద్ర కాలములోనే భూమిపై నాల్గవ వంతు నశించిపోతుంది. కనుక అటువంటి పరిస్థుతులలో ప్రజలు "శాంతి మరియు సంరక్షణ" అని చెబుతారని అనుకొనుట కొంత నూతనముగానే అనిపిస్తుంది. కనుక

ఉగ్రతకు ముందు అనే ఆలోచనా విధానమునకు ఈ రెండు వాక్యభాగములు వ్యతిరేకముగా నిలుచునని నా ఉద్దేశము.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : అవును. మరియు ఎడ్, శ్రమకాలము తరువాతనే ఆలోచనా విధానముకూడా ఉందికదా అదేమిటో మాకు వివరించండి?

డా. ఎడ్ హిండ్సన్: అవును, ఈ ఆలోచన విధానము ప్రకారము సంఘు ఆరోహణము శ్రమకాలము తరువాత జరుగుతుంది అంటారు. కనుక వారి విధానము ప్రకారముగా శ్రమకాలము ఏడు సంవత్సరములుగా ఉంటుందని; సంఘూ ఆరోహణము జరుగుతుందని అంటారు కాని ఈ సంఘు ఆరోహణము శ్రమకాలము తరువాత జరుగుతుంది అంటారు. "మంచిది, సంఘుము అన్ని కాలములలో శ్రమలను ఎదుర్కొన్నది కదా మరి ఈ శ్రమల కాలములో తీర్పునుండి తప్పించబడుతుందని ఎందుకు అనుకోవాలి" అని వారంటుంటారు. కాని సంఘుము అనుభవించు శ్రమలకును దేవుని ఉగ్రత్త కుమ్మరించబడుటకును మధ్య చాలా వ్యత్యాసము ఉన్నది. ప్రకటన గ్రంధములో దేవుని ఉగ్రత్త కుమ్మరించ బడును అని వ్రాయబడినది అంటే క్రీస్తు ముద్రలను విప్పినప్పుడు క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తె ఆ ఉగ్రతను అనుభవిస్తుంది అని మీరు అంటున్నారా? పాత్రల తీర్పులను కుమ్మరించనున్న దేవుని ఉగ్రతనా? అయిననూ పెండ్లి కుమార్తె చివరివరకు తట్టుకుని నిలిచియుండును. అది పెండ్లి కుమార్తెను దెబ్బలుకొట్టి నిత్యత్వముకు సిద్ధము చేసినట్లుగా ఉంటుంది. నామట్టుకది ప్రొటస్టెంటుల నరకములా ఉంటుంది.

యేసు మన ఉగ్రత నంతటిని సిలువలో తనపైన వేసుకున్నాడని అనుకుంటున్నాను. ఆయన మన స్థానములో మరణించినప్పుడు మన పాప శిక్ష సిలువలో అతనిపై మోపబడినది. ఉగ్రతకు మనము పాత్రులము కానీ మనకు రావలసిన దేవుని ఉగ్రతను యేసు తనపై వేసుకున్నాడు కనకు మనము ఉగ్రతను అనుభవించము.

**డా. రోనీ రోడెస్:** ఎడ్ దానితో సమానముగా 1 థెస్సలొనీకయులకు 4: 18 కూడా గమనిస్తే , "కాబట్టి మీరు ఈ మాటలచేత ఒకనినొకడు ఆదరించుకొనుడి." అని వ్రాయబడినది. శ్రమకాలము తరువాత సంఘు ఆరోహణమనే వాదన దీనికి సరిపోదు. సంఘము శ్రమల కాలములో ముద్రల తీర్పులను మరియు బూరల తీర్పులను, పాత్రల తీర్పులను మరియు ఆర్మగిద్దోను యుద్ధమును అనుభవించనున్నది కనుక "మీరు ఈ మాటలచేత ఒకనినొకడు ఆదరించుకొనుడి" అంటారా?

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అవును, నా ఉద్దేశము, జరుగుతున్న తీర్పు లన్నిటితో శ్రమకాలము సగము ముగియున్నప్పటికి దాదాపుగా పది కోట్లమంది తెగుళ్లతో చనిపోతారని కొందరు పండితులు అంచనా వేస్తున్నారు. కనుక ఆ సమయములో శాంతి మరియు సంరక్షణ అనేవి ఉండవు. ఈ విషయమును గురించి మరియు యేసు మనలను వీటన్నిటి నుండి తప్పించునని చెప్పే బైబిలు వచనములను మనము తరువాత చర్చించనున్నాము. వీటన్నిటి నుండి ఆయన మనలను తప్పించనున్నారు.

మంచిది, ఎడ్, నేడు మనము చెప్పినది ఒక్కసారి గుర్తుచేసుకుందాము. సంఘు ఆరోహణమును గురించిన విషయాలు ఎందుకు ముఖ్యమైనవి?

**డా. ఎడ్ హిండ్సన్:** ఎందుకంటే విశ్వాసికి ఆదరణను మరియు నమ్మకమును కలిగించే విషయము ఇదే కనుక. ఇక్కడ ఉన్న మనము ముగ్గురము దాదాపుగా 40 సంవత్సరములకు పైబడి ఇదే విషయమును

పరీక్షించాము, పరిశోధించాము, వాగ్వాదం చేసాము, చర్చించాము మరియు దానిని వివరించడానికి ప్రయాసపడ్డాము. బైబిలు తెలియచేసేది ఇది అని మేము ఒప్పుకున్నాము. పౌలు "మీరు ఈ మాటలచేత ఒకనినొకడు ఆదరించుకొనుడి" అని చెప్పినప్పుడు విశ్వాసులను ఆదరించేది మరియు ప్రోత్సహించే మాట తప్పక దీనిలో ఉండియుండాలి ఎందుకనగా యేసు తన విశ్వాసుల కొరకు ఏదో సమయములో తప్పక మధ్య ఆకాశమునకు వచ్చును.

శ్రమల కాలమునకు ముందే సంఘ ఆరోహణమనే విషయాన్ని నమ్మని నా స్నేహితునితో కలిసి ఒక మందిరములో కూర్చున్నాను. అతడు తన ప్రసంగ మంతటిని బోధించి "కనుక, సంఘ ఆరోహణమనేది అస్సలు లేదని తెలుసుకోండి" అన్నాడు. అది నిజము కాదని అతనికి తెలుసు. సంఘ ఆరోహణము జరుగుతుందని తెలుసు కాని అది మరొక సమయములో జరుగుతున్నట్లుగా అనుకుంటున్నాడు కనుక తన ప్రసంగమును ముగిస్తూ అన్నాడు "మనము ఎదురు చూడటానికి శ్రమలు, శ్రమలు, శ్రమలు తప్ప మరొకటి లేదు అన్నాడు". అప్పుడు అతని మందిరములోని విశ్వాసులే బిగ్గరగా నిట్టూర్చారు. అప్పుడు "కాబట్టి మీరు ఈ మాటలచేత ఒకనినొకడు ఆదరించుకొనుడి." అని వెనుక నుంచి బిగ్గరగా అరిచి చెప్పాలని అనిపించింది. కాని చెప్పలేదు. కాని తరువాత అతనితో నేను మాట్లాడి చెప్పాను, "విల్సన్, సంఘ ఆరోహణము జరగాలని నీకు తెలుసు; దానినెక్కడ ఉంచాలనేదానిపై మనమిద్దరమూ ఏకీభవించకపోవచ్చును. కాని నా ఆలోచనా విధానము ఆదరణ మరియు ప్రోత్సాహము కలిగించే వాక్యము".

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఇంకేముంది, మార్క్?

**డా. మార్క్ హిచ్ కాక్:** మంచిది, సంఘ ఆరోహణము మనలను ఎంతగానో ప్రేరేపించగల నమ్మకమును కలిగిస్తుంది. అది మనకు బలమునిస్తుంది.1 కొరింథీలో సంఘ ఆరోహణమును గురించి మాట్లాడుతూ చివరిగా పౌలు "కాగా నా ప్రియ సహోదరులారా, మీ ప్రయాసము ప్రభువునందు వ్యర్థముకాదని యెరిగి, స్థిరులును, కదలనివారును, ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికిని ఆసక్తులునై యుండుడి." అని చెబుతున్నాడు. కనుక ఇది ప్రేరేపించగల నమ్మకము, ఇది జీవించుటకు మరియు ప్రభువు కొరకు కష్టించుటకు ప్రోత్సాహమునిస్తుంది. మరియు ఇది పరిశుద్ధ పరచగల నమ్మిక. 1 యోహాను 3 లో ప్రభువు "ఆయనయందు ఈ నిరీక్షణ పెట్టుకొనిన ప్రతివాడును ఆయన పవిత్రుడై యున్నట్టుగా తన్ను పవిత్రునిగా చేసికొనును అంటున్నాడు". యేసు క్రీస్తు త్వరగా వస్తున్నాడని నమ్ముచు నీ జీవితమును నీకిష్టమైనట్టుగా పాపముతో నిండియున్నట్లుగా మరియు దేవునికి వ్యతిరేకమైనట్టుగా జీవించలేవు. అవి ఒకదానికి ఒకటి వ్యతిరేకమైనవి. ఆ నమ్మకమే మనలను పవిత్ర పరుచుచూ ప్రభువు కొరకు జీవించునట్లుగా మన జీవితములను ఉన్నత స్థితికి ఆహ్వానించు చున్నది. కనుక ప్రజలు సంఘ ఆరోహణమును గురించిన సిద్ధాంతము కేవలము ఆకాశమును గురించిన ఊహ అని, భవిష్యత్తును గురించిన ఆశ అని, ఇది మన అనుదిన జీవితమును సంబందించినది కాదు అని నీతో చెప్పినప్పుడు, ప్రభువు రాకడను గురించి బైబిలులో వ్రాయబడిన ప్రతి వాక్య భాగములోను ఇక్కడ ఇప్పుడు జీవితమునకు అవసరమైన ఆచరణాత్మకమైన విషయాలు చెప్పబడిన వనే విషయాన్ని గుర్తుచేసుకోండి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అవును, నేను యాకోబు గురించి ఆలోచిస్తున్నాను. మీరు కొంచమైననూ సణుగుకొనకుడి ఎందుకనగా న్యాయాధిపతి ద్వారము దగ్గరే నిలిచి యున్నాడు అంటున్నాడు. ఆయన వచ్చుటకు సిద్ధముగా ఉన్నాడు. రోస్, ఏమంటారు?

డా. రోనీ రోడెస్: అపోస్తలుడైన పౌలు క్రీస్తు నందు మరణించిన వారిని గురించిన మర్మము మీకు తెలియకుండుట నాకిష్టము లేదని థెస్సలొనీకయులతో అంటున్నాడు. సంఘ ఆరోహణము గురించి తెలుసుకోకుండా ఉండకూడదు. వాటిని తెలుసుకోవాలంటే దేవుని వాక్యమును చదవాలి. దేవుని వాక్యమును అర్ధము చేసుకొను విధాన మేమిటంటే మొదటి రాకడను గురించిన ప్రవచనములను ఉన్నది ఉన్నట్లుగా ఎలాగున మనము వర్ణిస్తామో అదే రీతిగా సంఘ ఆరోహణమును గురించిన ప్రవచనములను కూడా ఉన్నది ఉన్నట్లుగా వివరించుటకు ప్రయత్నించాలి మరియు ఉన్నది ఉన్నట్లుగానే అర్ధము చేసుకోవాలి.

ఇప్పుడు, నాకు ఎంతో ఆసక్తిని కలిగించే విషయమేమంటే మనమందరము తిరిగి కలుసుకుంటామనే ఆలోచన. నా తల్లి చనిపోయినప్పుడు అక్కడే ఉన్నాను, మరియు ఆమె నిత్యత్వము లోనికి ప్రవేశించేప్పుడు నేను ఆమె చెయ్యి పట్టుకున్నాను. అది చివరి సారి నేనామెను కౌగలించు కొనుట కాదని నాకు తెలుసు. అది చివరిసారి నేనామె స్వరము వినడము కాదని నాకు తెలుసు. నేనామెతో ఉండే చివరి సమయము అది మాత్రమే కాదని నాకు తెలుసు. మేము తిరిగి కలుసుకుంటాము, ఈ ఆలోచన నా హృదయములో ఎంతో ఉత్సాహమును కలుగ చేస్తుంది.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : అవును. నేడు మనము 1 థెస్సలొనీకయులలో చూచిన వచనమును ఆలోచిస్తే, క్రీస్తు ఇక్కడి క్రైస్తవులందరినీ సంఘ ఆరోహణములో కొనిపోయినప్పుడు అవిశ్వాసులు క్రింద మిగిలిపోతారు. "నేను యేసునందు విశ్వాసిని కాదు నేను విడిచిపెట్టబడుటకు ఇష్టము లేదు నేను శ్రమలకాలమును అనుభవించనని అనుకొను వారి సంగతేమిటి". మీరు వెళతారని నిశ్చయత ఎలా కలుగుతుంది, ఎడ్?

**డా. ఎడ్ హిండ్సన్:** యేసు నీ పాపముల కొరకు మరణించెనని మరణమును జయించి గెలిచెనని మరియు ఆయన త్వరగా రానున్నారని తప్పక నీవు విశ్వసించాలి. నీ హృదయములో మరియు మనస్సులో ధైర్యముగా దీనిని నీవు ఒప్పుకోవాలి. "నేనలా చేయగలననుకుంటానని" చెప్పడము కాదు. రక్షణ ఆశించగల అంశము కాదు. "మీకు నిత్య జీవము కలదని విశ్వసించులాగున ఇవి వ్రాయబడినవని లేఖనము చెబుతున్నది". యేసు నాకు బదులుగా మరణించాడు, నా పాపముల కొరకు రక్తము చిందించాడు, నాకు బదులుగా తిరిగి లేచినాడని నమ్ముటలోనే నమ్మిక దాగియున్నది. ఆయన నాకొరకు సిలువలో చేసిన దానిపై నా నమ్మికను మరియు నా నిత్య గమ్యమును ఉంచుతున్నాను. క్రీస్తు రాకడను గురించిన నమ్మికయే మనకట్టి నమ్మకమును కలిగిస్తుంది. బైబిలు ప్రవచనములు మనలను భయపెట్టుటకు కాదు కాని, ప్రవచనములు మనలను సిద్ధము చేయుటకు వ్రాయబడినవి. నమ్మిక యున్నప్పుడే సమయము ఉన్నప్పుడే క్రీస్తు దగ్గరకు రమ్ము.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ప్రియులారా ఇది గొప్ప విషయము. వచ్చే వారము దీనిని మరింత వివరించనున్నామని నేను చెబుతున్నాను. ఈ లేఖన భాగములను మేము మరింత వివరించనున్నాము. బైబిలు ఏమి చెబుతున్నదో మీరు చూడాలని నేను కోరుతున్నాను. వీరు బహు విపులముగా వివరించనున్నారు. సంఘ ఆరోహణమును గురించిన మరొక గొప్ప వాక్యభాగమును చర్చించనున్నాము కనుక మీరు తప్పక చూస్తారని ఆశిస్తున్నాను.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

**ద జాస్ ఆంకర్ బర్గ్ షో**

**పోస్ట్ బాక్స్ 8977**

**చట్టనూగా, TN 37414 అమెరికా.**

**మా వెబ్ సైట్: JAshow.org**